

# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

03 మార్చి ,2025 సోమవారం పేజీలు:2

www.epaper.navabhoomi.in

### విద్యార్థులు ప్రతిభ పరీక్షలను

# సద్వినియోగం చేసుకోవాలి

◆ హైస్కూల్ హెడ్మాస్టర్ కరుణాకరరెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసచారి




**మిర్యాలగూడ నవభూమి,మార్చి 3** 2:- ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను మిర్యాలగూడ పట్టణంలో బకాల్వాడ జిల్లా పరిషత్ హైస్కూల్ కేంద్రంలో ఆదివారం విడుదల చేశారు. అనంతరం హెడ్మాస్టర్ అలుగుబెల్లి కరుణాకరరెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాసచారి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మొదటిసారిగా కామన్ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న తరుణంలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు మొదటిసారి పరీక్షలకు హాజరై విద్యార్థులలో ఆందోళన భయం లాంటివి ఉండకుండా విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయడం కోసం ప్రతిభా పరీక్షలు ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మాటలతో పాసయి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎస్ఎఫ్ఐ కోరుకుంటున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదువుకునే పేద, మధ్య తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రణాళిక బద్ధంగా చదివితే కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు. విద్యార్థినీ విద్యార్థులు శ్రమ ఆయుధం అయితే విజయం బానిసవుతుందని సంగతి గుర్తుంచుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ ఎప్పుడు బంద్ లు ఆందోళనలు కార్యక్రమాలు కాకుండా విద్యార్థులకు మోడల్ టాలెంట్ టెస్ట్, మోడల్ ఎంసెట్, విద్యార్థులకు క్రీడా పోటీ లాంటి నిర్వహించడం జరుగుతుందన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్, చేగువేరా ఆశయాలతో స్వాతంత్ర, ప్రజాస్వామ్య,సోషలిజం లక్ష్యాలతో దేశభక్తి గల విద్యార్థి సంఘం గావుంటుందన్నారు . మా దేహం ముక్కలైన దేశాన్ని ముక్కలు కానివ్వమంటూ దృఢ సంకల్పంతో పనిచేస్తున్న ఎస్ఎఫ్ఐ లో విద్యార్థులు చేరి అందరికీ విద్యా వైద్యం అందింతవరకు విద్యార్థి పరిరక్షణ సమస్యల పోరాటాలు నిర్వహిస్తుందని పోరాటంలో విద్యార్థులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, సైదా నాయక్, స్కూల్స్ డైరెక్టర్లు జైరాజ్, శ్రీనివాస్ రెడ్డి, యూటీఎఫ్ నాయకులు శివ, శ్రీను, శ్రీరామ్, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న, ప్రసన్న, నాయకులు అఖిల్, అనిల్, బన్నీ, రవి, కిరణ్, కొండక్ నరేష్, శివ,ప్రసాద్, గణేష్, సాయి, మహేష్, మనోజు పాల్గొన్నారు.

### పొలాలకు సాగునీరు అందించాలంటూ

# రైతుల ధర్నా



**నవభూమి :**పానగల్ ఎస్ఎల్బీసీ డి-40 కాల్వ ద్వారా ఎల్-11 తూము నుండి నకిరేకల్ మండలంలోని గోరంకల పల్లి , మోదీని గూడెం, తిప్పర్తి మండలంలోని మామిడాల ,ఇండ్లూరు, యాపలగూడెం, సర్వారం, గుర్రప్పగూడెం, మోత్కూరు ,బుసిరెడ్డిగూడెం గ్రామాలకు వచ్చే సాగునీరు రాకుండా ఇరిగేషన్ అధికారులు గేటు అమర్చారని ఆయా గ్రామాలకు సంబంధించిన రైతులు ఆదివారం ఎల్-11 తూము వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. వాన కాలం నుండి డి-40 కాల్వ ద్వారా సాగునీరు వదలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పంట పొలాలకు సాగునీరు అందించాలని కోరుతూ నకరికల్ తిప్పర్తి రహదారిపై రాస్తారోకో చేస్తే పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని రైతులు ఆరోపించారు.పదేండ్లలో తూములకు గేట్లు వేయలేదని, తమ తూముకు మాత్రం ఎందుకు గేటు వేశారని ప్రశ్నిస్తున్నారు. వెంటనే స్పందించి అధికారులు తూముకు వేసిన గేటును తొలగించి నీటిని విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

### కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం....

# ఎర్రజెండా వైపు ప్రజలు నిలబడే రోజులొచ్చాయి

◆ ప్రజా ఉద్యమాలతో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి ..



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 2:**-తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వంతో భూమి విముక్తి పోరాటాల వారసత్వాన్ని కొనసాగిస్తూ కమ్యూనిస్టు పార్టీలు ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో అమరుడు గాదే శ్రీనివాస్ రెడ్డి 43 వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రాంతంలో పేద ప్రజనికానికి భూమి దక్కాలని ఎర్రజెండా నాయకత్వాన ప్రతి పేదవాడీ కోసం జరిగిన మహోత్తర భూ పోరాటంలో పాల్గొని బడుగు బలహీన వర్గాల కోసం తన ప్రాణాన్ని ధారబోసిన గాదే శ్రీనివాస్ రెడ్డి వారసత్వాన్ని కొనసాగించడానికి సిపిఎం కార్యకర్తలంతా అహర్నిశలు కృషి చేయాలని వారు ఈ సందర్భంగా తెలిపారు.పాలకుల విధానాలు చూసి ప్రజలు విసిగిపోయారని రాబోయే కాలమంతా ఎర్రజెండాదేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. పేదల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమేనన్నారు. దోపిడి ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుందని కమ్యూనిస్టులను అంత%శీ% చేయడం ఎవరి తరం కాదని చెప్పారు. ప్రజా సమస్యలపై ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేస్తామని తెలిపారు అమెరికాలో ట్రంప్ గెలిస్తే దేశానికి లాభం జరుగుతుందని మోడీ పరివారం భావించారని కానీ భవిష్యత్తులో ఇది దేశ ఆర్థిక వ్యవస్థ పై భారం పడుతుందని చెప్పారు. ట్రంపు ఆంక్షలు వల్ల భవిష్యత్తులో దేశ యువతకు నష్టం జరుగుతుందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మెజార్టీ కోల్పోయిన స్వభావం మాత్రం మార్చుకోలేదని విమర్శించారు సంక్షేమాన్ని రద్దుచేసి రాజ్యాంగాన్ని చట్టాన్ని తన గుప్పెట్లో పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. మైనార్టీలపై దాడులు చేస్తూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని విమర్శించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా రైతు ఉద్యమాలు జరుగుతున్నాయని భవిష్యత్తులో శ్రామికరంగా ఉద్యమాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ఇచ్చిందని ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యం స్వేచ్ఛ కల్పిస్తూ నిర్బంధాలను రద్దు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో అఖిలపక్షాల అభిప్రాయాలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాలకు గురికావాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుల రవి నాయక్, మల్లు గౌతంరెడ్డి, మహిళా సంఘం సీనియర్ నాయకులు గాదె పద్మమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, మహిళా సంఘం పట్టణ కార్యదర్శి అరుణ, నాయకులు గాయం వీరారెడ్డి బ్రహ్మాచారి, వినోద్ నాయక్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం......

### మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు.....



**కోదాడ మార్చ్ 2(నవభూమి ప్రతినిధి) :**రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం అని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు అన్నారు.ఆదివారం పట్టణంలోని కటకొమ్ము గూడెం రోడ్డులో గల గ్రౌండ్ లో కోదాడ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి తో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు.నేటి యువత చదువుతోపాటు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడాకారులకు క్రీడల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మొదటి బహుమతి దాత రాజేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, కర్ల సుందర్ బాబు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక అధ్యక్షులు పంది తిరపయ్య, షేక్ మస్తాన్ నిర్వాహకులు లాజర్,భరత్, కోటేష్, సతీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు రఘు మృతి బాధాకరం

### జర్నలిస్టు రఘు చిత్రపటానికి నివాళులర్పించిన మందకృష్ణ మాదిగ





**కోదాడ మార్చి 2 (నవభూమి ప్రతినిధి) :**జర్నలిస్టు పడిశాల రఘు మృతి తనకు ఎంతో బాధ కలిగించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రఘు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఆదివారం కోదా పట్టణం అంబేద్కర్ కాలనీలోని రఘు నివాసానికి వెళ్లి మాదిగ జర్నలిస్టు ఫోరం, ఎంఆర్పిఎస్ నాయకులు తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మీడియా రంగంలో సుదీర్ఘకాలం అనుభవం ఉన్న రఘు సమాజంలో మార్పునకు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం నిస్వార్థంగా పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. రఘు కుటుంబానికి మాదిగ జర్నలిస్టు ఫోరం ఎమ్మార్పీఎస్ పక్షాన అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎం జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పిడమర్తి గాంధీ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, ఎం జె ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, ఎం జె ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చీమ శేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, కాంపాటి శ్రీను, గంధం యాదగిరి, గంధం పాండు, బెజవాడ శ్రావణ్, రావి స్నేహలత చౌదరి, తమలపాకుల లక్ష్మీనారాయణ, వడ్డేపల్లి కోటేష్, గుడిపాటి కనకయ్య, ఏపూరి సునీల్ రత్నాకర్, మిట్ట గడుపుల మోసయ్య, మల్లెపంగు సూరి, మొలుగూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రియాలలో బెల్ట్ షాపుల నిషేధం

### అమ్మినవారికి 25 వేల జరిమానా

### ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 01:**గ్రామంలో విస్తరిస్తున్న మద్యం మహమ్మారిని తమ గ్రామంలో విస్తరించకుండా తమ గ్రామాన్ని కాపాడుకునే విధంగా గ్రామంలోని ప్రజలంతా బెల్ట్ షాపులను నిషేధిస్తూ తీర్మానం చేసిన ఘటన మండలంలోని ఇంద్రియాల గ్రామంలో చోటుచేసుకుంది. ఆదివారం గ్రామస్తులంతా సమావేశమై తమ గ్రామంలో మద్యం మహమ్మారిని తిప్పికొట్టే విధంగా ఎవరు బానిస కాకుండా గ్రామంలో బెల్టు షాపులను నిషేధిస్తూ ముక్కుముడిగా తీర్మానించారు. ఎవరు రహస్యంగా నిర్వహించిన వారికి 25 వేల రూపాయల జరిమానా ఒకవేళ పట్టించి సమాచారం అందించిన వారికి 5000 రూపాయల బహుమతి అందిస్తామని వారు తీర్మానం చేశారు అనంతరం గ్రామస్తులంతా కట్టుబడాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ నిర్ణయంతో గ్రామంలోని మహిళలంతా హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బండి కృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీ మొగిలి పాక యాదగిరి, గ్రామస్తులు పాన గంటి లింగస్వామి,ఉడతల సాయిరాం, పబ్బు యాదయ్య, శెట్టి మల్లేష్, బద్దం రాజేశ్వర్, చింతల రామకృష్ణ, గరిస జంగయ్య, భీమ గాని శ్రీకాంత్ గౌడ్, సురేష్, తదితరులు ఉన్నారు.

## ముస్లింలతో కలసి నమాజ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 2:–**పవిత్ర రంజాన్ మాస ఉపవాసాలు ప్రారంభం సందర్భంగా ఆదివారం ఉదయం 5:30 గంటలకు మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంలోని మస్జిద్ అరాఫత్ (చిన్న మస్జీద్) శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ముస్లింలతో కలసి ప్రత్యేక నమాజ్ లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించిన పవిత్ర రంజాన్ మాసంలో ప్రతీ రోజూ ఆ అల్లానీ స్మరించుకుంటూ కఠిన ఉపవాసాలు చేస్తూ తమ పాపాలను శుద్ధి చేసుకునే గొప్ప అవకాశమే పవిత్ర రంజాన్ ఉపవాసాలను భక్తి శ్రద్ధలతో విజయవంతంగా పూర్తి చేసుకోవాలన్నారు. ప్రతీ ఒక్క ముస్లిం అల్లా ఆశీస్సులతో వారు చూపించే సామాజిక బాటలో నడుచుకుంటూ మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





## టీమ్రీస్ ప్రచురించిన రంజాన్ ఉపవాసాల కాలమానిని ఆవిష్కరణ



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 2:–** రాష్ట్ర మైనారిటీ ఆశ్రమ పాఠశాలల(టీమ్రీస్) ఆధ్వర్యంలో ప్రచురించిన రంజాన్ మాసం ఉపవాసాల కాలమానిని పట్టణంలోని మస్జిద్ సరాయే మీరాలంలో ముసల్లియాన్, జర్నలిస్టులు ఆవిష్కరించారు. కాలమానినిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పాఠశాలల చైర్మన్ ఫహీం ఎకశుభాలంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మైనారిటీ ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ మాట్లాడుతూ పాఠశాలలో ఉపవాసం ఉండే విద్యార్థినిల కోసం సహర్, ఇఫ్తార్ ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. పాఠశాలలో విద్యార్థినిలలో సుమారు 160 మంది ఉపవాసం ఉన్నారని తెలిపారు. మెను ప్రకారం భోజనం ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. వార్షిక పరీక్షలు ఉన్న విద్యార్థులు ఉపవాసం ఉండటం లేదన్నారు. కాలమానిని ఆవిష్కరించిన వారిలో జర్నలిస్టులు, ముసల్లియాన్ ఖాజా హామీదుద్దిన్, ఎండీ.అస్లం, ఎంఎ. సమీఖాద్రీ, ఎండి.ముజీబ్, ఎంఎ.ఖాదర్, ఎండీ.జహంగీర్, ఎండి.అరిఫ్, ఎండి.మౌలానా, ఎండి. మొయిజ్ లున్నారు.

## ధ్వజస్థంభం, బొడ్రాయి ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్







**మిర్యాలగూడ నవభూమి, మార్చి 2:–** మిర్యాలగూడ డివిజన్ దామరచర్ల మండలం గణేష్ పాడ్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీహనుమ సీతా సమేత రామలక్ష్మణుల ఆలయంలో ధ్వజ స్తంభం ప్రతిష్ఠ, బొడ్రాయి ప్రతిష్ఠా మహెూత్సవంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ గ్రామస్థులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో గ్రామస్థులు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డి. స్కై ల్యాబ్ నాయక్, డి. రవితేజ, సిద్ధునాయక్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..